09ATP27_09ATP27.qxd 07-12-2024 PM 11:12 Page 1



# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులది పూర్తి బాధ్యత

**మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం**

బత్తలపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులపై ఎంత ఉందో తల్లిదండ్రుల ది పూర్తి బాధ్యత అని చాముండేశ్వరి, సుధాకర్ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. రామాపురం ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈఓ లో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల బాధ్యత ఎంత ఉందో తెలియజేశారు. ప్రతి విద్యార్థి తమ విద్యాభ్యాసంలో ఉపాధ్యాయులు ఎంతగా సహకారం అందిస్తారో, తల్లిదండ్రులు అదే బాధ్యత నిర్వర్తించాలన్నారు. విద్య పట్ల ప్రతి విద్యార్థి మక్కువతో ముందుకు సాగాలన్నారు. నేటి సమాజంలో విద్య ఎంతగానో దోహదపడుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రతి విద్యార్థి అలవాటు చేసుకోవాలన్నారు. విద్యతోపాటు క్రీడలలోను రాణించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. తమ పిల్లల పట్ల వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చదివించాలన్నారు. బాలవివాహాలను విడనాడి మంచి చదువును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# మానవ సేవయే..మాధవసేవ ..

**పోలాండ్ దేశస్థురాలు క్రిస్టినా**

**పేదలకు చీరలు, నిత్యవసర సరుకులు పంపిణీ**

కొత్తచెరువు డిసెంబర్ 7. ప్రభాతవార్త



సాయి భక్తురాలు క్రిస్టినా పేదలకు చీరలు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీ భగవాన్ సత్య సాయిబాబా చూపిన సేవ మార్గం ను మానవసేవ యే మాధవసేవ అనుసరిస్తూ శనివారం ఉదయం 10 సమయంలో కొత్త చెరువులో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో గుడిసెలు వేసుకొని సంచార జీవనం సాగిస్తున్న పేదలకు శనివారం పది రకాల నిత్యవసర సరుకులు ,చీరలు ,బెడ్ షీట్లు ,పిల్లలకు బ్రెడ్లు ,బిస్కెట్లు పంపిణీ చేసిన పోలాండ్ దేశానికి చెందిన శ్రీ సత్యసాయి బాబా భక్తురాలు క్రిస్టినా పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది ఆమె ఇప్పటికే కను ముక్కల కొత్తచెరువు పుట్టపర్తి ,పెడ పల్లి లో దాదాపు టెంట్ వేసుకొని గుడిసెల్లో నివాసం ఉంటున్న దాదాపు 1000 కుటుంబాలకు పైగా నిత్యసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు సంవత్సరానికి ఒకటి లేదా రెండుసార్లు పుట్టపర్తికి విచ్చేసి రూరల్ ప్రాంతంలో ఉన్న పేదలను గుర్తించి తన వంతు సహాయక సహకారాలు అందజేస్తున్నారు అందరిని మానవసేవే మాధవసేవ ప్రేమించు అందరిని ఆదరించు అన్న బాబా సూక్తిని ఆచరిస్తూ ఆమె ముందుకు వెళ్తున్నారు అలాంటి సాయి భక్తురాలని పలువురు ఆమె యొక్క దాతృత్వాన్ని ప్రశంసిస్తున్నారు.

# బాల్య వివాహాలతో అనర్థాలు కొని తెచ్చుకోవద్దు

బత్తలపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తల్లిదండ్రులు బాల్యవివాహాలను చేసి అనర్తాలు కొని తెచ్చి పెట్టవద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొని బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తమ కూతుర్ల పట్ల వివక్ష చూపవద్దని, మగ పిల్లలతో సమానంగా విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. అలా కాకుండా చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డలఆరోగ్యం క్షీణించి, రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. సరైన వయసులో వివాహం జరిపించడం మంచిదన్నారు. ఈ సమావేశం లో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, స్కూల్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి వర్కర్లు, ఉమెన్ పోలీసులు పాల్గొన్నారు

# పట్టణ, గ్రామాల్లో పండుగలా ఆత్మీయ సమావేశాలు

**-ఆసక్తికరంగా రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీలు**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ తిరుపాల్ యాదవ్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు పండువలా కొనసాగాయి. పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి అధ్వర్యంలో జరిగిన సమావేశానికి పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్ మల్లికార్జున హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎస్ఎంసీ ఛైర్మెన్ వడ్డే శివరుద్ర అధ్యక్షతన వహించగా టీడీపీ సీనియర్ నేత ప్యారం కేశవానంద ముఖ్య అతిధిగా హాజరుకాగా పూల సుంకన్న, వడ్డే శివ శంకరయ్య, చిట్టా రఘు, కమిటీ కో ఆప్షన్ సభ్యుడు నిమ్మల ప్రసాద్ పాల్గొన్నారు. ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున అధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఎస్ఎంసీ ఛైర్మెన్ గోపాల్ అధ్యక్షత వహించారు. మండల పరిధిలోని లత్తవరం ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎం బి.రాజగోపాల్ ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఛైర్మెన్ బి.నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప ముఖ్య అతిధిగా హాజరుకాగా ఎస్ఎంసీ వైస్ ఛైర్మెన్ ఎస్.శిల్ప, ఉపాధ్యాయులు డి.గాయత్రి, కె.రఘుమాల, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు. వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ తిరుపాల్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పెద్ద చిన్న ప్యాపిలి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పూలబాషా ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఛైర్మెన్ వెంకటేశులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఈఓ ఎర్రిస్వామి, టీడీపీ ఇంచార్జ్ నాగేంద్రప్ప, మాజీ ఎంపీటీసీ నాగన్న, ఎస్ఎంసీ వైస్ ఛైర్మెన్ కవిత, మాజీ ఎంపీటీసీ నాగన్న, పూర్వ విద్యార్థులు జయసింహ, రజాక్, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు హుస్నారా, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి పాఠశాలలోనూ రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీలు ఆసక్తికరంగా కొనసాగగా గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు.

# 90 శాతం సబ్సిడితో డ్రిప్ పరికరాలు పంపిణీ

అగళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



డ్రిప్ పరికరాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మడల పరిధిలోని నర్సాంబూది, ఆలూడి, తదితర గ్రామాల్లో హార్టికల్చర్ రైతుల కోసం 90 శాతం సబ్సిడితో ప్రభుత్వం డ్రిప్ పరికరాలను మంజూరు చేసింది. డ్రిప్ ఉద్యోగి అనిల్‌కుమార్ ఎఫ్‌సిఓ నర్సాంబూదిలో రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం కరువు రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. సర్పంచు సంబంధీకులు 90శాతం సబ్సిడితో డ్రిప్ పరికరాలను పంపిణీ చేసింది. ప్రభుత్వం పేద రైతులకు ఈ అవకాశాన్ని కల్పించింది. ఎస్సీ, ఎస్టీ రైతులకైతే 100 శాతం సబ్సిడితో ప్రభుత్వం డ్రిప్ పరికరాలను పంపిణీ చేయడానికి సిద్దంగా ఉంది. తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి జయప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ కాంతరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవమ్మ ప్రథమ వర్ధంతి

**-కొనకొండ్లలో అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సతీమణి దివంగత ఉమాదేవమ్మ సమాధివద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సతీమణి దివంగత వై.ఉమాదేవమ్మ ప్రథమ వర్ధంతి శనివారం వజ్రకరూరు మండల పరిధిలోని ఎమ్మెల్సీ స్వగ్రామం కొనకొండ్లలో శనివారం ఘనంగా జరిగింది. ఉదయం వై.ఉమాదేవమ్మ సమాధిను సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తన స్వగృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ఎమ్మెల్సీ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి వై.ఉమాదేవమ్మ సమాధిను దర్శించుకొని నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నైరుతిరెడ్డి, మంత్రాలయం వైఎస్సార్‌సీపీ యువ నేతలు ప్రదీప్‌రెడ్డి, కపిల్‌రెడ్డి, శివరామిరెడ్డి కుటుంబ సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**-ఆర్డీటీ కార్యాలయం నుంచి ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి నివాళి**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీగా వెలుతున్న దృశ్యం

పట్టణంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థులు, దివ్యాంగులు ఆర్డీటీ ఫీల్డు కార్యాలయం నుండి క్లాక్ టవర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ఆర్డీటీ కార్యాలయం చేరుకొని అక్కడ సమావేశమై దివ్యాంగుల అభివృద్ధికి ఆర్డీటీ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రాము, ఉపాధ్యక్షులు అంజినప్ప, ఫకృద్దీన్, చంద్రమౌళి నాయక్, ఆర్డీటీ జీఓ శ్రీరాములు, డీజీహెచ్ఎస్ఎస్ అధ్యక్షులు మీనుగ గోపాల్, వందలాది మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# దాసరి తిమ్మరాజు మరణం దళిత ఉద్యమాలకు తీరని లోటు

**-నివాళులర్పించిన ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



దాసరి తిమ్మరాజు భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న సాకే హరి తదితరులు

కొన్ని దశాబ్దాల పాటు దళితుల సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు చేపట్టిన దాసరి తిమ్మరాజు మరణం తీరని లోటని ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. అనారోగ్యంతో మరణించిన దాసరి తిమ్మరాజు భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామంలో సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల జగదీష్, మాల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామయ్య, కురువ సంఘం అధ్యక్షులు ఈశ్వర్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, వివిధ సంఘాల నాయకులు కోదండరామయ్య, బండారు సురేష్‌బాబు, ధనుంజయ, జింక అశోక్, సాకే తిరుమలేసు, దాసరి పెన్నహోబిలం, దాసరి నాగరాజు, సాకే రుద్రమాల, రామకృష్ణ, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి ఆదేశాలు

తాడిమర్రి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న మంత్రి పిఎ

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది మంత్రి పిఏ హరీష్‌కుమార్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వాటినిపరిష్కరించడానికి కృషి చేశారు. తహశీల్దారు భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ రంగరావు, తదితరులు హాజరు కాగా.. అక్కడికక్కడే ప్రజల సమస్యలను కొన్నింటిని పరిష్కరించారు. మరికొన్ని వినతిపత్రాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహశీల్దారు భాస్కర్‌రెడ్డికి తెలియజేశారు. గ్రామంలో నెలకొన్న మురుగు నీటి వ్యవస్థను బాగు చేయాలని ప్రజలు కోరారు. ఇందుకు ఆయన పరిష్కార మార్గాన్ని తొందరలోనే చూస్తామన్నారు. తాడిమర్రి,పిన్నదరి గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల తారు రోడ్డు ధ్వంసమైందని,రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య ఉండాల్సిన ఆత్మీయతను తెలియజేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న వంటసరుకుతో నాణ్యమైన భోజనాన్ని అందించాలని కమిటీ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన కొన్ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, మాజీ సర్పంచు విశ్వనాథ్, తదితర టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

కంబదూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రవీణ్



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

మండలంలోని తిమ్మాపురం బాలికల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పాఠశాల చైర్మన్ రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే గురువులతో విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అవసరం తల్లిదండ్రులపై కూడా ఎంతైనా ఉందన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు టిడిపి నాయకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున, చైర్మన్ వీరాంజినేయులు, అదే విధంగా కంబదూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ్యాన్ని చరైర్మన్ లింగమూర్తి ప్రిన్సిపాల్ రూప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి మధుసూధన్ తిమ్మాపురంమాజీ ఎంపిటిసి సువర్ణమ్మ శ్రీకాంత్‌చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ చైర్మన్ సింధు,మాజీ సర్పంచు శ్రీరాములు, మాజీ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, లిట్‌క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తాడిమర్రి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సర్పంచు భూషణ్

ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్నినాణ్యంగా వండి విద్యార్థులకు వడ్డించాలని ఉపాధ్యాయులను నిడిగల్లు సర్పంచు భూషణ్ కోరారు. శనివారం నిడిగల్లు గ్రామంలో జరిగిన ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత అడ్డం వస్తుందని ప్రభుత్వం గుర్తించి విద్యార్థులకు కడుపు నిండ అన్నం పెట్టాలన్న ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కునుకుంట్లలో మెగా పేరెంట్స్ డే

తాడిమర్రి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



బ్రౌచర్లను విడుదల చేస్తున్న ఎస్ఐ కృష్ణవేణి

తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలోని జడ్పి హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిమర్రి ఎస్ఐ కృష్ణవేణి ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులకు పలు సేవలను వివరించారు. డ్రగ్స్, సైబర్ కార్యక్రమాలను విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వస్తున్న సంఘటనలను తెలుసుకుని తోటి విద్యార్థులకు తెలియజేయడం, తల్లిదండ్రులకు తెలియజేయడం వంటివి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పథకాలను తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తాడిమర్రి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



తాడిమర్రిలో పోస్టల్ ప్రచార దృశ్యం

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల సౌకర్యార్థం పలు సేవా కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, పోస్టుమాస్టర్ చాంద్ బాషా పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం తాడిమర్రిలో ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీస్ నుంచి మెయిన్ బజారుకు చేరుకుని పోస్టల్ సేవలను ప్రజలకు వివరించారు. పిఎల్ఐ, ఆర్‌పిఎల్ఐ, సుకన్య సంవృద్ధి యోజన, పోస్టల్ ఆర్‌డి, పోస్టల్ సేవింగ్స్ ఖాతా తదితర వాటి వల్ల ప్రజలు కుటుంబాలరక్షణకు ఆర్థిక స్తోమత పెంచుకోవడానికి ఈ పథకాలు ఉపయోగపడుతాయన్నారు. ప్రతి వ్యక్తి రూ.1000 ఆర్‌డికి చెల్లిస్తే ఐదు సంవత్సరాల వ్యవధిలో ఖాతాదారునికి 72,150 రూపాయలు చెల్లిస్తామన్నారు. అలాగే పొదుపు పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వేణు, రామ్మోహన్, వెంకటేష్, కుళ్లాయప్ప, అక్కులప్ప, నారాయణస్వామి, పక్కీరప్ప, బాషా తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ తపాలాభీమా వారోత్సవాలను శనివారం నుంచి శుక్రవారం వరకు వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం అనర్థదాయకం

**-అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం, అనర్థదాయకమని హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని షేక్షానుపల్లి తండాలో శనివారం పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బాల వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.వెంకటరమణ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, వివాహ వయసు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994, బేటి బచావో-బేటి పడావో, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగె నష్టాలను వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేసినా రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసి బాల బాలికల జీవితాలను నాశనం చేయొద్దన్నారు. స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడాలు ఉన్నాయని స్త్రీ నిష్పత్తి తగ్గడానికి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తేలితే బ్రూణ హత్యలకు పాల్పడటమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పీ చందన, ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త త్రివేణి, ఆశ కార్యకర్త లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయిని అధిరోహించాలి

**-మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్**

గుత్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మున్సిపల్‌చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో విద్యార్థులు పోటీ ప్రపంచానికి అనుగుణంగా రాణించి జీవితంలో ఉన్నత స్థాయిని అధిరోహించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, తదితరులు పేర్కొన్నారు. గుత్తి కోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు సుబహాన్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సంయుక్తంగా దోహద పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల గురుకులంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ విరూపాక్షిరెడ్డి, అధ్యక్షులు శ్రీనివాసులు, జాయింట్ కార్యదర్శి సురేష్‌రెడ్డి, తదితరులు భవిష్యత్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

# వానవోలు కస్తూరి రంగనాథుని గుడికి రూ.50 వేలు విరాళం

గోరంట్ల, డిసెంబర్ 7 పభాతవార్త



విరాళాలు అందచేస్తున్న భక్తులు

గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీకస్తూరిరంగనాథ స్వామి దేవాలయం జీర్ణోద్ధరణ కోసం రంగనాథ స్వామి భజన బృందం సభ్యులు శంకరప్పస్వామి, నరసింహప్ప, శ్రీనివాసులు, లక్ష్మీదేవమ్మ, దండోరా నారాయణ, బాబు, తదితర భజన బృందం సభ్యులు 50,116 రూపాయల విరాళం అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులకు అందచేశారు. అలాగే మామిడిమాకులపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణప్ప కుమారుడైన గంగరాజు తన వంతుగా 5,116 రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారి కుటుంబసభ్యులకు స్వామివారి కృపాకటాక్షాలు వుండాలని కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# భూములు లాగేసుకున్నారు.. ఇంకెన్నాళ్లకు పరిహారం ఇస్తారు

గోరంట్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఆర్డీఓతో మాట్లాడుతున్న బాధితులు

గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామానికి చెందిన పేద చిన్న, సన్నకారు దళిత, మైనార్టీ, బిసి వర్గాల రైతులు నాసన్, బెల్, ఎయిర్ బస్సుల సంస్థల స్థాపన కోసం భూములు కోల్పోయి నిర్వాసితులయ్యామని పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సువర్ణ ముందు బాధితులు గగ్గోలు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో ఆర్డీఓతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి ఆర్అండ్ఆర్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజి అమలు పరుస్తూ పెనుకొండ ఆర్డీఓ చర్యలు తీసుకుని 2019లో జిఓ నెంబర్ మేరకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భూసేకరణ సందర్భంగా భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లింపుల సందర్భంగా విడతల వారిగా వ్యత్యాసాలలో ఇచ్చారని తద్వారా భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో మోసం జరిగిందన్నారు. తహశీల్దార్ స్థాయిలో విచారణకు ఆదేశించి నష్టపరిహారం పొందడంలో మోసపోయిన వారికి న్యాయం చేయాలని, నిర్వాసితులు వున్న భూమిని పరిశ్రమల కోసం కోల్పోయి ఎటువంటి స్థిరాస్తులు లేక కుటుంబ భద్రత కోల్పోయారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు సొంత ఇంటి స్థలం కల్పించి పక్కా ఇళ్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణం అమలుకు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని నిర్వాసితులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కోశాధికారి సాకే వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు, భూ నిర్వాసితులు వెంకటరాముడు, నరసింహామూర్తి, వెంకటలక్ష్మమ్మ, అచ్చమ్మ, గంగమ్మ, రామాంజనమ్మ, మాలాంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యాపరంగా రాణించాలి

గుత్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



గుమ్మనూరు నారాయణ మాట్లాడుతున్న దృశ్యం

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యారంగంలో గణనీయంగా రాణించి ఉజ్వల భవిష్యత్తు పొంది తమ సంరక్షకుల అకాంక్షలు నెరవేర్చాలని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, ఎమ్మెల్యే కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, తదితరులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు ఉష, ఎంఇఓ రవినాయక్‌ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం పేరిట తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత, ఉపాధ్యాయులది అయితే వారికి తల్లిదండ్రులు తమవంతుగా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావానికి లోను కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థులకు గుమ్మనూరు కుటుంబం అండంగా వుంటుందని ఆయన హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, సిఐ వెంకటేశ్వర్లు, టిడిపి అధ్యక్షులు ఎంకె చౌదరి, మండల కన్వీనర్ బద్రివలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సేవాఘడ్‌లో వున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

**-లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త


శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర షష్టి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించి సంతోషంగా గడిపారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత తుమ్మల సత్య మరణం పార్టీకి తీరని లోటు

రామగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త


టిడిపి నేత తుమ్మల సత్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రామగిరి మడలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు తుమ్మల సత్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. తుమ్మల సత్య పార్టీకి చేసిన సేవలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, మడల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్దయర్శి మారుతి ప్రసాద్, మడల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు,మాదాపురం శంకర, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, గుర్రం శీన, రఘు, రాములు, ఆనంద్ స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పిల్లలు మంచి నడవడికతో మెలగాలి

- కష్టంతోకాక ఇష్టంగాచదవాలి జడ్పిటిసి
- మత్తు మందులకు దూరంగా ఉండాలి
- ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే మాస్ పార్లమెంట్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మడల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ ప్రభుత్వం పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులచే మాస్ పార్లమెంట్ నిర్వహించారు. విద్యార్థి దశలోనే రాజకీయ నాయకులు, ప్రధానమంత్రి, స్పీకర్, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎలా పార్లమెంట్‌లో ప్రసంగించాలో ప్రోటోకాల్‌అంటే ఏమిటో తదితర విషయాలను మాస్‌పార్లమెంట్ ద్వారా విద్యార్థులు వివరించారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు ఈ మాస్ పార్లమెంట్‌ను చూసి హర్షం వ్యక్తం చేశారు. దీంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలను విద్యార్థులు వేయడంతో ఆకట్టుకుంది. అదే విధంగా పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో సైతం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. జడ్పిటిసి ఉమేష్‌ను, ఉపాధ్యాయ బృందం సన్మానించింది. అదే విధంగా ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ జాఫర్ సిబ్బంది, కెజిబివి పాఠశాలలో ఎస్ఓ నాగరత్న, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. అగళి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వరదరాజులు, మధూడి ఉన్నత పాఠశాల ఇనగలూరు ఉన్నత పాఠశాలలో సైతం టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ బాగా నిర్వహించారు. కెజిబివి, ఆదర్శ పాఠశాలకు జడ్పిటిసి ఉమేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించార. విద్యార్థులు ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగాఉండాలని, గంగాజయి, కొకెన్, మద్యం వంటి వాటిని ఎవరు ప్రోత్సహించినా దూరం పెట్టాలన్నారు. ఒకరిద్దరు ఆకతాయిలు అలాంటి పనులను చేస్తే సమాచారం తెలిసిన వెంటనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు మంచి పుస్తకాలు షూలు, మంచి నీరు, మంచి పౌష్టికాహారం అందజేస్తుందని బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్, కెజిబివి ఎస్ఓ నాగలక్ష్మి, సర్పంచు లక్ష్మమ్మ, లింగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మంజునాథ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌లు హాజరయ్యారు.

## డ్రగ్స్ వద్దు బ్రో

**- ఉపాధ్యాయులు,విద్యార్థుల,తల్లిదండ్రుల సమావేశంలో, ఎస్సై, సత్యనారాయణ..**

చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 07(ప్రభాతవార్త

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందామని, సైబర్ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు, శనివారం మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్,యందు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు, ఈ సప్రదేశంలో ఎస్సై సత్యనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు,డ్రగ్స్ వద్దు బ్రో, సైబర్ పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, యువత ఎక్కువగా డ్రగ్స్, అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని యువతకు విద్యార్థులకు అవగాహన కల్పించారు,, ఎక్కడైనా మత్తు పదార్థాలను ఎక్కడైనా అక్రమ రవాణా, విక్రయాలు జరిగిన, పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కర్ణాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

గుంతకల్లు. డిసెంబర్ 7 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న మద్యం బాక్స్‌లను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

రాబడిన సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించి 1920 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, 15 లీటర్ల నాటుసారాతో పాటు 550 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ శివసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని బీరప్పసర్కిల్ వద్ద రెనాల్ట్ ట్రైబర్ తెల్లకారు (ఏపి40బికె1520)లో వున్న టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. పల్లి అంజన్‌పవన్‌కుమార్, బోయవాసులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని మొలకలపెంట గ్రామ శివారులో 550 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సునంద, ఎస్ఐలు సత్యనారాయణ, సుశీలమ్మ, హెడ్‌కానిస్టేబుళ్లు సుబ్బయ్య, వెంకటేష్, కానిస్టేబుళ్లు మారుతి, జగదీష్ పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయండి

- సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధితుల ఫిర్యాదు

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త


బాధితుడు రంగప్ప

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గ్రామ పొలంలో గల సర్వే నంబర్ 26/1ఎ లో అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని బాధితులు శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎనుములపల్లి గ్రామానికి చెందిన పోతుల రంగప్ప మాట్లాడుతూ ఎనుములపల్లి గ్రామ పొలంలోని సర్వే నంబర్ 261ఎ లో 2.16 ఎకరాల భూమి మా తాత గారి పేరు మీద ఉమ్మడి ఆస్తిగా ఉండగా, 9 మంది అన్నదమ్ములు కలిసి మా తమ్ముడు కుమారుడైన పోతల బాలాజీ పేరుపై 2015 లో జిపిఎ చేశామన్నారు.బాలాజీ పేరుపై ఉన్న ఉమ్మడి ఆస్తిలో ఎవరికీ తెలియకుండా 2018 లో 40 సెంట్లు భూమిని విక్రయించారని రంగప్ప పేర్కొన్నారు.ఆ తర్వాత 2020లో జిపిఎ చేసి ఇచ్చిన వారిలో పోతుల కేశప్ప మృతిచెందగా, అంతటితో జిపిఎ రద్దు పరచాల్సి ఉండగా,బాలాజీ ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి 2023 లో క్రయ విక్రయాలు జరిపారన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో బాలాజీ జిపిఎ లో అందరూ బతికే ఉన్నారని"సెల్ఫ్ అఫిడవిట్"ఇచ్చాడని,స్థలం కొనుగోలు చేసిన వారుఅమ్మినవారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కావడంతో అందరూ కలిసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించి సబ్ రిజిస్టర్ ను కూడా మోసం చేశారన్నారు.భూ క్రయవిక్రయాలలో మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమ్ముకున్నారని,అక్రమాలు జరిగిన జీపీఏను రద్దుపరిచి అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్య తీసుకొని న్యాయం చేయాలని రంగప్ప బుక్కపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారికి విన్నవించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్లాగ్ డే

బుక్కపట్నం డిసెంబర్ 7ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాయుధ దళాల పథాక ప్రత్యేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జీ.ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హిందూపురం యన్.యస్.పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యస్. రంగనాయకులు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీని భారత ప్రభుత్వం సాయుధ దళాల పతాక దినోత్సవం గా నిర్వహిస్తారన్నారు. దేశ సరిహద్దులను కాపాడమే కాకుండా అంతర్గతంగా జరిగే అనేక విపత్కర పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలోనూ ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం మన కర్తవ్యంగా భావించాలన్నారు. దేశ సంక్షేమం కోసం జీవితాలను త్యాగం చేసిన నిజమైన హీరోలైన సైనికులకు నివాళులర్పిస్తూ, మౌనం పాటించడమే కాకుండా యుద్ధంలో చేతగాత్రులైన సైనికులకు, కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాళ్లంటీర్లతో పతాక దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగపధ్యాపకులు డా. యమ్.సి. ఓబయ్య, ఆంగ్లవిభాగపు ఉధ్యాపకులు వై. గంగరాజు, బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము

సత్య సాయి జిల్లా వైద్యము డిసెంబర్ 7 ప్రభాతవార్త:


విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు జరుగు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము నకు శనివారం శ్రీ సత్య సాయి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ తిప్పయ్య, ఎన్ సి డి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత హాజరై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి వైద్యాధికారి డాక్టర్ మునిచంద్రిక అద్వర్యములో నిర్వహించు ఉచిత వైద్యశిబిరమును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాటశాలలోని విద్యార్థి, విద్యార్థినుల ఆరోగ్యము గురించి విచారించి, బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష కార్యక్రమములో బాగంగా జరుగు 4డి పరీక్షలు 1)పుట్టుకతో లోపాలు 2)చిన్నతనములో వచ్చు పౌష్టికాహార లోపాలు, 3) చిన్న తనములో వచ్చు వ్యాధులు, 4) వయస్సుకు తగ్గ శారీరక, మానసిక పెరుగుదల లేక పోవడము, అంగ వైకల్య లక్షణాలు ఉన్న వారిని గుర్తించడం, ఎత్తు,బరువు, ఛాతీకొలత వంటి పరిక్షలు, వైద్య చికిత్సలు అందించు కార్య క్రమమును పరిశీలించారు. అనంతరం తల్లి తండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ చేశారు. పిల్లల ఆరోగ్యం దేశ వికాసానికి సౌభాగ్యం అనితెలియ పరిచారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రభావతమ్మ,పాటశాల హెల్త్ కోఆర్డినేటర్ ఓబులేసు, ఉపాధ్యాయులు, పిపిఎం వీరనాగేంద్ర, ఆరోగ్య కార్యకర్త అంజుల, ఆశా కార్యకర్తలు లక్ష్మీకాంతమ్మ, రత్నకుమారి పాల్గొన్నారు.

## వైకాపాను వీడి పలువురు తెదేపాలో చేరిక

మడకశిర డిసెంబర్ 07 ప్రభాతవార్త:


మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో తెదేపాలో చేరుతున్న వైకాపా నాయకులు

స్థానిక బాలజీనగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మడకశిర మండలం లోని 8 కుటుంబాలు శనివారం వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో మడకశిర మండలం ఆమిదాలగొంది పంచాయతీకి చెందిన భాస్కర్ రెడ్డి, కోట్ల రంగేగౌడ్, గోపాలరెడ్డి, రామకృష్ణ ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నాయకులు వైకాపా కు రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పిన మల్లేశప్ప, వాలంటీర్ బాలచంద్ర ,వరదరాజులు, నాగిరెడ్డి, వాలంటీర్ రవి, సుబ్బరాయప్ప, నరసప్ప ,దాసప్పలను పార్టీలోకి ఆహ్వానించారు.

## పలు పాఠశాలల్లో ఘనంగా తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

పెనుకొండ డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో నివెంకటరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు ఆనందమ్మ, మావటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో దుద్దేబండ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు గోపాల్ ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల హాజరు ప్రగతి పాఠశాల మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించారు కార్యక్రమంలో వెంకటరెడ్డి పల్లి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్.రవీంద్ర రెడ్డి,వార్డు కౌన్సిలర్ గిరి ఉపాధ్యాయులు కాడిశెట్టి శ్రీనివాసులు, శివరాజ్, నరేష్ కుమార్, బాబు, విశ్వనాథ్,రాధమ్మ,షహబాజ్ బాను,విజయలక్ష్మీ, వరప్రసాద్ మరియు వైస్ చైర్మన్ నాగమణి,అనిత మావటూరు పాఠశాలలో కమిటీ చైర్మన్ మురళి దుద్దే బండ పాఠశాలల్లో కమిటీ చైర్మన్ శంకరప్ప ఉపాధ్యాయులు రాజశేఖర్ లు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల పెంపకం పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- పెడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :

పిల్లలను సక్రమంగా పాఠశాలకు పంపించే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలపరిధిలోని పెడబల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకూ పిలుపునిచ్చారు. పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించి వారిని గంజాయి, మద్యం, మట్కా జూదం వంటి వాటి జోలికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర బడ్జెట్లో సుమారు 29 904 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం 23,024 కోట్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన పిల్లలు సక్రమమైన మార్గంలో పయనిస్తున్నారా లేదా మంచిగా పాఠశాలకు వెళ్తున్నారా?లేదా ?బాగా చదువుతున్నారా లేదా అనేది తలిదండ్రులు ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సహా పక్తి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు హెచ్ఎం రమణి స్కూల్ కమిటీ చైర్మన్ బాబు నాయక్ ప్రధాన ఉపాధ్యాయులు చన్న కృష్ణారెడ్డి, సిబ్బంది,కూటమి పార్టీ నాయకులు విజయ కుమార్ , శ్రీరామ్ నాయక్, బొమ్మయ్యా, శివప్ప, కుల్లాయప్ప ,నాగరాజు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల, ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులే ఎక్కువ,బాధ్యత వహించాలి

**విద్యార్థుల తల్లిదండ్రులు,, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో.. ప్రధాన ఉపాధ్యాయులు స్వర్ణలత..**

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్, 07(ప్రభాతవార్త


పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

విద్యార్థులు చదువుతోపాటు మంచి సత్ప్రవర్తన మంచి అలవాట్లు కలిగి ఉండాలంటే, ఉపాధ్యాయుల కంటే విద్యార్థులు తల్లిదండ్రులు ఎక్కువ బాధ్యత తీసుకోవాలని, చెన్నై కొత్తపల్లి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అన్నారు, శనివారం మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలయందు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విశేషంగా హాజరయ్యారు, ముందుగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి నిర్వహించారు. ఈ సమావేశానికి, జనసేన, పార్టీ చెన్నై కొత్తపల్లి మండల అధ్యక్షులు, హాజరయ్యారు, ఆయన స్కూల్ ఆవరణంలో ఉపాధ్యాయులతో కలిసి,మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, స్వర్ణలత, మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో పటిస్తాత్మకంగా చేపట్టిన ఈ సమావేశం పిల్లలు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఈ సందర్భంగా పిల్లలు ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాల చదువుతున్న విద్యార్థులు, పాఠశాలకు రావాలంటే, ప్రధాన జాతీయ దాటుకొని రావాల్సి ఉంటుంది, ప్రధాన రహదారి దాటాలంటే, పిల్లలకు చాలా ఇబ్బందికరంగాఉంటుంది, కావున ప్రభుత్వం వారు గుర్తించి, ఈ ప్రధాన రహదారికి విద్యార్థుల కోసం వంతెన ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు విన్నవించుకున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వారు గుర్తించి విద్యార్థులకు వంతెన ఏర్పాటు విజ్ఞప్తి చేశారు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కలిసికట్టుగా అడుగేద్దాం ..

- డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లు ఆవిష్కరణ

బత్తలపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రభాకర్

డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా ముందుకు అడుగేద్దామని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సంజీవపురం కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపాల్ బి.గుల్జార్ బేగం అధ్యక్షతన టీచర్స్ పేరెంట్, మీటింగు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్ డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీసుశాఖ డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులలో అవగాహన కల్పించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.యువత ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ కు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మోసాలు,ఆన్లైన్ లో అరెస్టు చేస్తామని నకిలీల బెదిరింపులు ఇలా సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రంగవల్లులు,ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.గుల్జార్ బేగం,పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముంతాజ్ బేగం,టిడిపి నాయకులు అయ్యప్ప,ఏఎన్ఎం శ్రీలత,సైబర్ నెట్వర్క్ కానిస్టేబుల్ శోభ,పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సినిమా టికెట్ల ధరలను నియంత్రించాలి

గుంతకల్లు, డిసెంబర్ 7 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పెంచిన సినిమా టికెట్ల ధరలను నియంత్రించాలని కోరుతూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ మాట్లాడుతూ కొత్త సినిమా టికెట్ల ధరలను అమాంతంగా పెంచి థియేటర్ల యజమాన్యం సొమ్ముచేసుకుంటున్నారన్నారు. వినోదంకోసం వచ్చే సామాన్య ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు. 50 నుండి 100 రూపాయలు వున్న టికెట్‌ధరలను ప్రస్తుతం 300నుండి 500 రూపాయలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి టికెట్ ధరలను నియంత్రించాలని వారు కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో రాము, కిషోర్ వున్నారు.

## పిల్లల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలి

హిందూపురం ఎంపీ పార్థసారథి

పెనుకొండ డిసెంబర్ 7 ప్రభాతవార్త


హిందూపురం ఎంపీ పార్థసారథిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పిల్లల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు దృష్టి సారించాలని హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి హితవు చెప్పారు. శనివారం నాడు వట్టణంలోనే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు నిరంతరం జీవన విధానం పైనే ఆధారపడి పూర్తి సమయాన్ని జీవన విధానాలపై సారించకుండా కొంత సమయం పిల్లల పట్ల కేటాయించాలని తెలిపారు. అన్ని సంపదల కింద పిల్లల భవిష్యత్ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు నేటి సమాజంలో తల్లి తండ్రులు పిల్లల నడవడికపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్ల పిల్లలు పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు రోజు చూస్తున్నామన్నారు. సమావేశం ముందు తల్లిదండ్రులు పలు ఆట పోటీలలో పాల్గొన్నారు. తదనంతరం ఎంపీ పార్థసారథిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి లత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలుగుదేశం నాయకులు నరసింహులు సుబ్బరత్నమ్మ లు పాల్గొన్నారు.

## నేడే జాతీయ ఉపకార వేతన పరీక్ష

**-11 సెంటర్లలో మొత్తం 2334 మంది పరీక్ష రాయనున్నారు**

కొత్తచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త.

202425 విద్యా సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపకార వేతన ( నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ) పరీక్ష నేడు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించబడును నని జిల్లా విద్యాశాఖ అధికారి జీ క్రిష్టప్ప తెలిపారు జిల్లాలోని మొత్తం 4 డివిజన్లో పుట్టపర్తి 2 సెంటర్లో, ధర్మవరం 3 సెంటర్లో ,పెనుగొండ 4 సెంటర్లు ,కదిరి 2 సెంటర్లు, మొత్తం 11 సెంటర్లలో 2334 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు ఈ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు యొక్క హాల్ టికెట్లు ప్రభుత్వ వెబ్సైట్ www.bse.ap .gov.in నందు స్కూల్ లాగిన్ లో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యు డైస్ ( గేదీఃశీని) కోడ్ ను ఉపయోగించి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోనీ పరీక్షకు హాజరు కావాల్సిందిగా కోరారు

## కమణీయం.. సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం..!

-స్వామివారి మూలవిరాట్‌కు విశేష అలంకరణ

-వైభవంగా కొనసాగిన స్వామివారి గ్రామోత్సవం

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త


సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మూలవిరాట్ ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర శుక్ల షష్టి శనివారం స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. ఈనెల 4వ తేది నుండి ప్రారంభమైన స్వామివారి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, వి.శివకుమారశర్మ బృందం అధ్వర్యంలో జరిగాయి. స్వామివారికి విశేష అభిషేకము, అలంకరణ అనంతరం సుబ్రమణ్య గాయత్రీ హవనము, పూర్ణాహుతి, బ్రహ్మచారుల పూజ అనంతరం లభిజిత్ లగ్నములో శ్రీవల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెళ్లి పందిరిలోకి తీసుకొచ్చి వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య సాంప్రదాయం ప్రకారం కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో కొలువుదీర్చి మేళతాళాలతో పట్టణంలో గ్రామోత్సవం అనంతరం డోలనోత్సవం నిర్వహించారు. రాత్రి ఉయ్యాల సేవ, వేదపారాయణం, స్వస్థివాచనము, మహామంగళహారతి, శయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మధ్యాన్నం కళ్యాణోత్సవం అనంతరం పెద్దఎత్తున హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం వసంతోత్సవం, ధ్వజా అవరోహణ కార్యక్రమాల తో షష్టి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవాల కార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణం లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమ్మేళనం

అమరాపురం డిసెంబర్7 ప్రభాతవార్త


సమావేశ దృశ్యం

మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. హేమావతి ఉన్నత పాఠశాల యందు హెచ్ఎం విజయమ్మ తిప్పేస్వామి పాఠశాల కమిటీ చైర్మన్ సిద్దేశ్వర ఆధ్వర్యంలో, హేమావతి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగరాజు,కెంకెరలో ప్రధానోపాధ్యాయుడు శాంతకుమార్,పి.శివరంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉప్పారపల్లిలో బాబావలీ, బసవనపల్లి ఉన్నత పాఠశాల యందు రమణారెడ్డి, ప్రాథమిక పాఠశాలలో స్వప్న, ఎస్ గొల్లహటిలో హెచ్ఎం రాజేష్, కేశవరం ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, ప్రాథమిక పాఠశాలలో మహేష్, అమరాపురం ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రఘు, చైర్మన్ దేవరాజ్, గౌడనకుంటలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఆత్మీయ సమావేశం జరిగింది. కస్తూరిబా గాంధీ పాఠశాల యందు ప్రత్యేక అధికారిని శోభారాణి, ఆదర్శ పాఠశాల యందు ప్రిన్సిపాల్ ఓబులపతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. కేశివరం ఉన్నత పాఠశాలకు హెచ్ఎంఎస్ బస్సు యజమాని విజయలక్ష్మి వంటగది నిర్మాణమునకు 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేస్తానని ప్రకటించారు. స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొని బాల్య వివాహాలు అరికట్టడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాల యందు తల్లిదండ్రులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానంచేశారు.

05ATP07_05ATP07.qxd 07-12-2024 PM 11:34 Page 1



## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులను తీసుకొస్తాం

-తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కార్పోరేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడులను తీసుకొస్తామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలోని ట్రిబుల్‌ఎస్‌ఆర్‌ఎం, పప్పూరురోడ్డులోని మోడల్‌స్కూల్ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందని దానిని గాడిలో పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల్లో మాత్రమే ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తారని కార్పోరేట్‌కు ధీటుగా అన్ని విధాలుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ సమావేశాల ద్వారా పాఠశాలల్లో ఏమి జరుగుతోందో తల్లిదండ్రులకు కూడా అర్థమవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ బడులు కార్పోరేట్‌కు ధీటుగా తలదన్నేలా తయారవుతాయని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎస్ఐ ఆంజనేయులు

**పెద్దవడుగూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్కూల్ కమిటీ మేనేజ్‌మెంట్ చైర్మన్ సువర్ణమ్మ, కమిటీ మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా వుండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో ముగ్గుల పోటీలతో పాటు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులు అందచేశారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**యల్లనూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

యల్లనూరు ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రఘు రామి రెడ్డి, తహశీల్దార్, మండల విద్యాశాఖాధికారి-2 పరమేశ్వర్‌రెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్, రూరల్ సిఐ సత్యబాబు, ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పబ్లిక్ రెప్రజెంటేటివ్‌లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న కౌన్సిలర్

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వవార్డులోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు కౌన్సిలర్ మల్లికార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు ప్రణాళికా బద్ధంగా తయారు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులు రూపురేఖలు మారుతున్నాయని ప్రభుత్వ బడులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బి రంగయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రామమోహన్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ నజీరున్, ప్రభుత్వ డాక్టర్ సయ్యద్‌ముస్కిన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## మట్కా నిర్వాహకుడు అరెస్ట్

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణం నందలపాడు సాయిబాబా గుడి సమీపంలో గంజాల లక్ష్మయ్య అనే మట్కా నిర్వాహకున్ని శనివారం అరెస్ట్ చేసినట్లు సిఐ సాయిప్రసాద్ తెలిపారు. మట్కా నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బంది దాడులు జరిపి మట్కా నిర్వహిస్తున్న గంజాల లక్ష్మయ్యను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు

**తాడిపత్రిరూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## 3 ఇసుక ట్రాక్టర్లు సీజ్

**పెద్దవడుగూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలో మిడుతూరు వద్ద అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను ఎస్ఐ ఆంజనేయులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. పామిడి పెన్నానది నుండి హైవేపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కమ్మగుట్టపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**నంబుల పూలకుంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలో కమ్మగుట్టపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాన్యుని అత్యున్నత గొప్ప వ్యక్తిగా తయారుచేసేది విద్య ఒక్కటే అని బిఆర్.అంబేద్కర్ ప్రపంచ దేశంలో గొప్ప మేధావిగాను ఒక రాజ్యాంగ రూపకర్తగాను తయారయ్యాడంటే ఒక విద్య వల్లేనని అలాగే మన భారతదేశంలో ఉండే అనేక మంది మేధావులు శాస్త్రవేత్తలు విద్య పట్ల గొప్పవారయ్యారని గొప్పగొప్ప మేధావులు నాయకులు గురించి ప్రతి పాఠశాలలో తెలియజేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాణా ప్రతాప్ విధులు నిర్వహిస్తున్న పాఠశాల మండల కేంద్రానికి చివర ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలను కార్పోరేట్‌స్థాయిలో ధీటుగా ప్రతి విద్యార్థి ఇంగ్లీష్‌లో మాట్లాడుతూ ఉంటే నాకు ఎంతో సంతోషంగాఉందన్నారు. ఈ విద్యార్థులు ఇలా తయారు కావడానికి ఉపాధ్యాయులు కృషి ఎక్కువగా ఉందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంఈఓ, ఈఓఆర్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ సంబరాలు



ఆత్మీయ సమావేశాల్లో మాట్లాడుతున్న తహసీల్దార్ రవికుమార్

**నల్లచెరువు, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండలంలోని జెడ్పిహెచ్ స్కూల్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తహసీల్దార్ రవికుమార్,ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఎంఈఓ తిరుపాల్‌నాయక్‌లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పిల్లల తల్లులతో రంగోలీ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించి ఈ పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి దూమపానం, మధ్యపానానికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల భవిష్యత్తు కోసం ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించామని, విద్యార్థుల ఆటల పోటీలు క్రీడారంగాల్లో భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య ప్రమాణాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు ఇది చెక్కని వేదిక అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి వారితో ఎక్కువసేపు గడిపేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. కనుక విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యశించి సక్రమమైన మార్గంలో తమజీవిత భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఆత్మీయ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్‌డే



రిటైర్డ్ ప్రొపెసర్ రెడ్డప్పకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**తనకల్లు, డిసెంబర్ 07 ప్రభాతవార్త**

తనకల్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్‌డే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవలంతాండా ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మేఘ పేరెంట్స్ టీచర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్ట్ యూనివర్శిటి ప్రొపెసర్ కె.రెడ్డప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఈ లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పిల్లల తల్లిదండ్రులు పిల్లల పైన శ్రద్ధ వహించి వారికి మంచి నడవడికలు నేర్పించాలని, విద్యావంతులు చేయాలని ఆయన అన్నారు. వందేమాతరం టిం సభ్యులు మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ బాగేపల్లి చలపతి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీ మాట్లాడుతూ పిలిచిన వెంటనే ఎన్ని పనులు ఉన్నా వచ్చిన విశిష్ట అతిథి ప్రొపెసర్ రెడ్డప్ప ఎన్నో సేవా కార్యక్రమాలు ఈ గ్రామంలోనే నిర్వహించారని వారు అన్నారు. వందేమాతరం టీం సభ్యులు చలపతి, పాఠశాల కమిటి చైర్మెన్ జల్ల రవి పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయులు శివశంకర్ కి పిల్లలు తల్లిదండ్రులు దుశ్శాలువాత సన్మానించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురికి ప్రొపెసర్ రెడ్డప్ప వారి సతీమణి వెంకటరమణకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గర్భస్థపిండ లింగ నిర్ధారణ నేరం

- అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

గర్భస్థపిండ లింగ నిర్ధారణ నేరమని అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో గర్భస్థపిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి డివిజనల్ స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థపిండ లింగనిర్ధారణ నిషేధిత చట్టాన్ని అనంతపురం డివిజన్‌లో పకడ్బంధీగా అమలు పరచాలని, ఏ స్కానింగ్ సెంటర్‌లో కూడా సెక్స్ డిటెక్షన్ అన్నది జరగకుండా నిఘా వుంచాలని ఎక్కడైనా సెక్స్ డిటెక్షన్ జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా సెక్స్ డిటెక్షన్ చేసినటువంటి వైద్యుల అర్హత పత్రాలను రద్దు చేయడంతో పాటు స్కానింగ్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గర్భస్థపిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నారు.

ముఖ్యంగా రైల్వేస్టేషన్లు, ఆర్టీసి బస్టాండ్లు, తదితర ప్రాంతాల్లో హోర్డింగ్స్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ వి.సుజాత, సభ్యులు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్, గైనకాలజీ విభాగం డాక్టర్ నివేదిత, పేథాలజీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ లక్ష్మి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.ఫయాజ్, ఆర్‌డిటి సంస్థ డాక్టర్ దుర్గేష్, రెడ్స్ సంస్థ భానుజ, హెడ్స్ సంస్థ రామ్మోహన్, డెమో త్యాగరాజు, గంగాధర్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్ కోసం ముందడుగు వేద్దాం

పిల్లల తల్లిదండ్రులు సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



విద్యార్థులతో డ్రగ్స్ ముట్టమని ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పిల్లల భవిష్యత్తు కోసం మనమంతా ఒక అడుగు ముందుకు వేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొండకమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల భవిష్యత్తు కోసం ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించేలా ఏర్పాటు చేయడం చూస్తే విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య ప్రమాణాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు ఇది చక్కని వేదిక అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి వారితో ఎక్కువసేపు గడిపే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. కనుక విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సక్రమమైన మార్గంలో తమ జీవిత భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొబైల్ తో గూగుల్ ద్వారా వికీపీడియాలో విద్యతో పాటు తనకి ఇష్టమైన కళారంగాలను ఎంచుకొని అందులో నూతన టెక్నాలజీ ని ఉపయోగించుకుని ప్రయోజకులు కావాలని కోరారు. అనంతరం ఈ ఆత్మీయ సమావేశంలో నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మాతృమూర్తి మృతి



నివాళులు అర్పిస్తున్న ఏమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ లక్ష్మీనరసప్ప తల్లి రామ లక్ష్మమ్మ అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మండల పరిధిలోని బుచ్చిరాజుపల్లి గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసప్ప తల్లి రామ లక్ష్మమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. రామలక్ష్మమ్మ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి మరో ధైర్యాన్ని కల్పించాలని దేవుణ్ణి కోరుకున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఆమె మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జై చంద్ర, టిడిపి సీనియర్ నాయకులు బాలు ,టీడీపీ నాయకుడు శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు టిడిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఇఒ

**అమడగూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్‌పిహెచ్ పాఠశాల, కెజిబివి పాఠశాల, ఆదర్శపాఠశాల, మహమ్మదాబాద్, జెకెపల్లి, చినగానపల్లి, పూలుకుంటపల్లి గ్రామాల్లోని జెడ్‌పిహెచ్ పాఠశాలల్లో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, స్థానిక ఎస్ఐ వెంకటనారాయణ, ఎంఇఒ జిలాన్‌బాషా, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలపై నిఘా వుంచాలని వాళ్ల ప్రవర్తన వారు చేస్తున్నటువంటి స్నేహాలు గురించి ఆరా తీయాలని ముఖ్యంగా డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు చక్కదిద్దాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా వారి తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు విజయ్‌దేవరకొండ, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఖాదర్‌వలి, సూర్యనారాయణరెడ్డి, ఈశ్వరప్ప, రామమోహన్, నిర్మలమ్మ, తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13న యోగివేమన ఆశ్రమంలో హనుమద్‌వ్రతం

**తాడిపత్రిరూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వున్న శ్రీయోగివేమన ఆశ్రమంలో ఈ నెల 13వతేదీ శుక్రవారం శ్రీహనుమద్‌వ్రతాన్ని ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం శ్రీమహాగణపతిపూజ, స్వస్తివాచనము, రక్షాధారణ, కలశస్థాపన, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా హనుమద్ధసూక్తమ్, మన్యుసూక్త, పురుషసూక్త పూర్వక క్షీర, పంచామృతాభిషేకము, 108 మార్లు హనుమాన్ చాలీసా పారాయణము, హనుమద్ అష్టోత్తర పుష్పపూజ, కంకణపూజ, శ్రీరామభక్తబృందం వారిచే రామభజన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా సుందరకాండ ప్రవచనము కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**తలుపుల, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు శంకరన్న, పాఠశాల కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నరసింహుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నరసింహుడు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుండి పనిచేయాలన్నారు. విద్యార్థులు మంచి నడవడికతో దురలవాట్లకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. చదువులో ఎవరైతే 25 సంవత్సరాలు కష్టపడి చదువుతారో వారు మిగతా 75 సంవత్సరాలు మంచి జీవితాన్ని గడుపుతారన్నారు. అదేవిధంగా ఓబులరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు శ్రీలత ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాల్లో ముందుకు పోవచ్చు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు.

## ఉద్యోగుల రక్షణార్థం ప్రత్యేక చట్టం రూపొందించండి

- ఎస్‌టియు నేతలు ఎమ్మెల్యే కందికుంటకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఉద్యోగులపై భౌతిక దాడులు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఉద్యోగుల రక్షణార్థం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువును దైవంగా భావించే సమాజంలో అదే గురువును తరగతి గదిలోనే కొందరు విద్యార్థులు దాడి చేసి చంపిన అమానవీయ సంఘటనలు జరుగుతుండడం దిగజారుతున్న విలువలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. విద్యాహక్కు చట్టంలోని లొసుగులను అవకాశంగా తీసుకుని ఆక్రమణ శిక్షణ మరచి, అడ్డదారులు తొక్కి విద్య నేర్పిన గురువులపై సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి చర్యలకు పూనుకోవడం ఆక్షేపనీయం అన్నారు. ఇలాంటి చర్యల వలన భావిభారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన గురువులు పాఠశాలలో అభద్రతా భావంతో ఉండడం మంచిది కాదని తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను రద్దు చేసి మండల స్థాయిలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతులు నిర్వహించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కెజిబివి ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, ఎమ్మార్పిఎస్‌లలో పని చేసే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఏపిజిబి ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంచాలి

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**



బ్యాంకు ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్‌సిపి నాయకులు

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంచాలని కోరుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శనివారం బ్యాంకు ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ఆర్థిక వికాసంలో గ్రామీణ బ్యాంకుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపి డివిజన్ కార్యదర్శి మున్నా, రైతు సంఘం నాయకులు రామచంద్ర, శివమ్మ, ఉత్తన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

## పెళ్లి కూతురి ఆభరణాల అపహరణ కేసును ఛేదించిన పోలీసులు

- పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించిన బ్యూటీషియన్

- వివరాలను వెల్లడించిన సిఐ యుగంధర్



రికవరీ చేసిన బంగారు వడ్డానములను చూపిస్తూ కేసు వివరాలను తెలియజేస్తున్న సిఐ యుగంధర్

**పామిడి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రెండు రోజుల క్రితం కోగటం కళ్యాణ మడపంలో జరిగిన వివహా వేడుకల్లో జరిగిన పెళ్లి కూతురి ఆభరణాల అపహరణ కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో సిఐ యుగంధర్ వెల్లడించారు. మడల పరిధిలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన ముసలిరెడ్డి విశ్వనాథరెడ్డి కుమార్తె వివాహం ఈ నెల 5, 6 వ తేదీల్లో కోగటం కళ్యాణ మండపంలో జరిగిందన్నారు. ఈ నెల 5వ తేది వివాహ సమయంలో పెళ్లి కూతురు విడిది ఉన్నటువంటి గదిలో పెళ్లి కూతురుకు సంబంధించిన 38 తులాల రెండు బంగారు వడ్డానములను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఆమె తండ్రి ముసలిరెడ్డి విశ్వనాథరెడ్డి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడున్న వారిని విచారించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పామడి జాతీయ రహదారి స్పీడ్ బ్రేకర్స్ వద్ద పెళ్లి కూతురుకు మేకప్ వేయటానికి వచ్చిన బ్యూటిషియన్ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా రెండు బంగారు వడ్డానములను అపహరించినట్లు నేరాన్ని అంగీకరించడంతో వాటిని రికవరీ చేశామని సిఐ యుగంధర్ తెలియజేశారు. జమేదార్లు ఇజ్రాయెల్, రామాంజినేయులు, కానిస్టేబుళ్లు రవీంద్ర, ఓబులేసు ఎస్బీకానిస్టేబుల్ నాగార్జున పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

- తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో డిఎస్‌పి శివనారాయణస్వామి

**కదిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుతామని కదిరి డిఎస్పీ శివనారాయణస్వామి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక బాలికల ప్రభుత్వ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్‌పరంగా డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. యువత ఎక్కువగా గంజాయికి అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటి డ్రగ్స్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ టాస్క్‌ఫోర్స్ విభాగం ఉంటుందని గంజాయి విస్తరించడంలో కీలక పాత్ర పోషించే ఫెడరల్స్ ట్రాన్స్‌ఫోర్స్ కంజూమర్స్‌పై దృష్టి పెట్టి నియంత్రించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం అందించాలని అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. రాష్ట్రంలో ఈ రోజు నుంచి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపియన్ ప్రారంభమైందన్నారు. అనంతరం సైబర్ మోసాలు, ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మొబైల్‌పై ఎక్కువ దృష్టి పెట్టకూడదని, తల్లిదండ్రులు కూడా వీటిపై ర్యవేక్షణ ఉండాలన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు శారీరక, మానసిక, నైతిక వికాసానికి పాటుపడుతామని ప్రతిఘటించారు.

## మత్తు వద్దు భవిష్యత్తే ముద్దు

**కదిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మత్తు వద్దు భవిష్యత్తే ముద్దు అని రూరల్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, హరీష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్.కిరణ్‌లు పేర్కొన్నారు. శనివారం కదిరి రూరల్ పరిధిలోని ఎరుకుల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు పోలీసులు డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు భానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, దురలవాట్లకు దూరంగా ఉన్నవారే సమాజంలో మంచి గుర్తింపు పొందుతున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని చెడు అలవాట్లు లేకుండా ఉపాధ్యాయులు చెప్పే పాఠశాలు శ్రద్ధగా విని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

